





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

బుధవారం | 18 జూన్ 2025


పేజీలు 8


### అలంకారప్రాయంగా

# "అధ్యక్ష" పదవులు

- వైకాపాను బలోపేతం చేసేది ఎవరు..?
- పార్టీ పెద్దలు వస్తే మన్ననకు ప్రదక్షిణలు
- అలకపాన్పు ఎక్కిన తెలుగు తమ్ముళ్లను కలుపుకోరా..?
- పట్టణ కన్వీనర్ పై పార్టీలో గుస్సా
- మండలాల కన్వీనర్లు పార్టీ శ్రేణులను కలుపుకుపోతున్నారా..?

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** వైపపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి 2024 ఎన్నికల ఓటమిని ఓ గుణపాఠంగా తీసుకుని ఎక్కడ నష్టపోయాం అనే అంశాలను పరిశీలిం చుకుని పార్టీకి కొమ్ములు అంటే కింది స్థాయిలో నాయకులు, కార్యకర్తలు అంటూ2.0పాలన వైపుకు ఎంతో పకడ్బందీగా ఎన్ని కలు ముగిసి ఓటమి చవిచూసిన ఏడాదిలోపే నిసితం అయిన అడుగు లు వేస్తున్నారు. ఇలాంటి తరుణం లో కింది స్థాయిలోని నాయకులు ఇంకా తేరు కున్నట్లు కనిపించడం లేదు. ఎవరికి వారు ముందుండటం.. ఇతరు లను అణిచివేయడం పనిలో నిమజ్ఞం అయ్యారనేది ఎమ్మిగనూరు వైకాపా రాజకీయాలను చూస్తే అర్థం అవుతుంది. పార్టీలో నాయకులకు, కార్య కర్తలకు విభాగాలు ఏర్పాటు చేపి గ్రామ స్థాయి నుండి మండలం, నియోజకవర్గం వరకు నేనున్నా అంటూ ఇకపై నా పార్టీ బలం. బలగం అంతా నాయ కులు, కార్యకర్తలంటూ జగనన్న ప్రకటిస్తుంటే ఇక్కడ మాత్రం అందు కు విరుద్ధంగా జరుగు తుంది.గతంలో మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి దగ్గర తిష్ట వేసుకున్న వారు ఇప్పు డు వైకాపా ఇంచార్జ్ బుట్టా రేణుక క్యాంపు కార్యా లయంలో రాజ్యమేల డంతో విభేదాలు



మిగతా 2లో

# జిల్లా సమగ్రాభివృద్ధికి చర్యలు

- ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ స్టేడియం
- పత్తికొండలో టమోటా ప్రాసెసింగ్ యూనిట్
- పి-4 విధానం కింద క్రీడా కాంప్లెక్స్‌ను నిర్మిస్తున్న గ్రీన్‌కో
- క్రీడా కాంప్లెక్స్‌కు భూమిపూజ చేసిన మంత్రి టీ.జీ.భరత్




శిలాఫలకాన్ని ప్రారంభించిన మంత్రి టీజీ భరత్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌బ్యూరో :** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కర్నూలు జిల్లా సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకుం టోందని రాష్ట్ర భారీ పరిశ్రమల మంత్రి టిజి భరత్ చెప్పారు. మంగళవారం కర్నూలు నగరానికి సమీపంలోని టిడ్కో గృహాలకు సమీపంలో జగన్నాథగట్టుపై 6 ఎకరాల విస్తీర్ణంలో పి-4 కింద గ్రీన్ కో నిధులతో నిర్మించనున్న క్రీడాకాంప్లెక్స్‌ను ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా కాంప్లెక్స్ నిర్మాణానికి గ్రీన్‌కో ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. జాతీయ రహదారికి ఆనుకుని క్రికెట్ స్టేడియం నిర్మాణం కానుండడం జిల్లా అభివృద్ధికి చిహ్నమని ఆయన పేర్కొన్నారు. కోడుమూ రు నియోజకవర్గ పరిధిలోని భగవాన్ బాల సాయిబాబ ఇంటర్నేషనల్ స్కూల్ పక్కన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరో క్రికెట్ స్టేడియం అందుబాటులోకి రాబోతోందని మంత్రి టి.జి.భరత్ చెప్పారు. క్రీడల తో మనిషి జీవితంలో క్రమశిక్షణ అలవడుతుందని ఆయన అన్నారు. ప్రపం చంలోనే అతి పెద్దదైన పంప్డ్ స్టోరేజ్ హైడ్రో విద్యుత్ ఉత్పత్తి కేంద్రం కర్నూలు జిల్లాలో ఉండడం గర్వకారణమని అన్నారు. జిల్లాలో మరిన్ని మంచి పరిశ్రమలు తీసుకువచ్చి స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. పత్తికొండలో టమోటా ప్రాసెసింగ్

మిగతా 2లో

### అత్యాచారం కేసులో ముద్దాయికి

# 20 ఏళ్లు జైలు శిక్ష



ముద్దాయిని జైలుకు తరలిస్తున్న పోలీసులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** మైనర్ బాలికపై అత్యాచా రం కేసులో జిల్లా మరియు సెషన్స్ ఫోక్సో కోర్టు జడ్జి ముద్దాయి తెలుగు గంగా ధర్‌కు 20ఏళ్ల జైలు శిక్ష, రూ.25వేలు జరిమానా విధించారు. 15-7-202 5 ముందు ఒక ఏడాది క్రితం నుండి ఫిర్యాది కూ తురిని వెలుగోడ గ్రామాని కి చెందిన ముద్దాయి తెలుగు గంగాధర్ ప్రేమి స్తున్నానని పెళ్లి చేసుకుం టానని చెప్పి నమ్మించి మాయమాటలు చెప్పి ఫిర్యాది లేనప్పుడు ఆమెతో శారీరకంగా అనుభవించే వాడని, ఫిర్యాదికి తన కూతురు కడుపునొప్పి వస్తుందని చెప్పగా నంద్యాల ప్రభుత్వ నందు చూపించగా అమ్మాయి

మిగతా 2లో

### కలెక్టర్ అయినా

# మాతృమూర్తే..

- విద్యార్థులతో సహపంక్తి భోజనం
- విద్యార్థులకు గోరుముద్దలు తినిపించిన కలెక్టర్
- తరగతి గదిలో ఉపాధ్యాయురాలుగా నంద్యాల కలెక్టర్



విద్యార్థులకు గోరుముద్దలు తినిపిస్తున్న కలెక్టర్ గణియా రాజకుమారి

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** జిల్లాకు కలెక్టర్ అయినా తాను మాతృమూర్తిగా మారింది. పాఠశాలలో విద్యార్థులకు అంది స్తున్న మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఓ తల్లిగా విద్యార్థులకు గోరు ముద్దలు తినిపించారు. పాఠశాల తరగతి గదిలో ఉపాధ్యాయురాలుగా మారి విద్యాబుద్ధులు బోధించారు. ప్రభు త్వం అందిస్తున్న సౌకర్యాల గురిం చి విద్యార్థులను అడిగి తెలుసుకు న్నారు.పాఠశాల పరిసర ప్రాంతా లను పరిశీలించి విద్యార్థులకు అవసరమైన మౌళిక సదుపాయా లను కల్పిస్తామని హామీ అందించా రు.జిల్లా కలెక్టర్‌లోని మాతృత్వం వెలుగు

మిగతా 7లో

### సున్నిపెంట ప్రభుత్వ వైద్యశాలలో

# చిరుత పులి



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల మండల కేంద్రమైన సున్ని పెంట ప్రభుత్వ వైద్యశాలలో సోమవారం రాత్రి 8.40 గంటలకు చిరుత పులి సంచారం కలకలం రేపింది. ఏకంగా వైద్యశాల ప్రాంగణంలో చిరుత సంచరించడం తో వైద్య సిబ్బంది తీవ్ర భయాందోళన చెందారు. సమీ ప అటవీ ప్రాంతం నుండి వైద్యశాల ప్రాంగణంలోకి ప్రవేశించి కుక్కలను తరుముకుంటూ ఓ కుక్కపిల్లను తీసుకెళ్ళింది. కుక్కలు అన్ని ఒకేసారిగా మొరగడంతో రాత్రి డ్యూటీలో ఉన్న వైద్య సిబ్బంది గమనించగా ఓ చిరుత కుక్క పిల్లలు తీసుకెళ్తున్న దృశ్యాన్ని చూసి ఒక్క సారిగా భయాందోళనకు గురయ్యారు. ఇటీవల కాలం లో సున్నిపెంట శివారు ప్రాంతాల్లో చిరుత పులల సం చారం పరిపాటిగా మారింది.రాత్రివేళలో శివారు ప్రాం తాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు.

సూర్య



# జిల్లా సమగ్రాభివృద్ధికి చర్యలు

(మొదటి పేజి తరువాయి)

యూనిట్ నిర్మాణాలు త్వరలోనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు భరత్ చెప్పారు.

రాయలసీమలోని మిగిలిన జిల్లాల్లో మంచి స్టేడియంలు అందుబాటులో ఉన్నాయని, కర్నూలు జిల్లాలో కూడా కేంద్రీకృత స్టేడియం ఒకటి ఉండాలనే ఉద్దేశ్యంతో చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష చెప్పారు. కర్నూలు నగరానికి రెండు వైపులా క్రికెట్ స్టేడియంలు అందుబాటులోకి వస్తాయని ఆయన చెప్పారు. జగన్నాథగట్టుపై నిర్మించబోతున్న స్టేడియంలో క్రికెట్‌తో పాటు బాస్కెట్‌బాల్, కబడ్డీ, ఇండోర్ స్టేడియం, షటిల్, స్విమ్మింగ్ తదితర అన్ని రకాల సదుపాయలు అందుబాటులోకి వస్తాయని, గ్రీన్‌కో ముందుకు రావడం అభినందనీయమని ఆయన చెప్పారు. పిల్లల్లో క్రీడా ప్రతిభను గుర్తించి వారికి అన్ని రకాల వసతులు ఇక్కడ కల్పించబోతున్నట్లు కలెక్టర్ చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాణ్యం పర్యటన సందర్భంలో పి4 విధానం కింద 10కోట్ల రూపాయలను గ్రీన్‌కో ప్రకటించిందని, అందులో 4 కోట్ల



భూమిపూజ చేస్తున్న మంత్రి టీజీ భరత్

రూపాయలతో స్టేడియం నిర్మాణం చేస్తున్నామని ఆయన చెప్పారు. ఆరు నెలల సమయంలో స్టేడియం పూర్తి చేసే విధంగా గ్రీన్‌కో చర్యలు తీసుకుంటోందని ఆయన చెప్పారు.

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ కర్నూలులో క్రికెట్ స్టేడియం రానుండడం సంతోషించాల్సిందని అన్నారు. సిఎస్ఆర్ నిధులతో గ్రీన్‌కో అత్యుత్తమ స్టేడియం నిర్మించబోతోందని ఆమె పేర్కొన్నారు. గ్రీన్‌కో గ్రామాల్లోనూ అభివృద్ధి పనులు చేస్తోందని ఆమె చెప్పారు. చదవుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే కెఇశ్యాంబాబు మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుతో కర్నూలు జిల్లాకు క్రీడారంగంలో అదనపు హంగులు సమకూరినట్లేనని అన్నారు. గతంలో క్రీడాకారులు మెరుగైన సౌకర్యాల కోసం హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణం వెళ్లేవారని, ఇక దూరం వెళ్లాల్సిన అవసరం ఉండదని అన్నారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పం పి4 విధానం వల్ల ఎంతటి ప్రయోజనాలు చేకూరబోతున్నాయన్నది ఈ ప్రాజెక్టు స్పష్టం చేస్తోందని అన్నారు. గ్రీన్‌కో విద్యుత్ ఉత్పత్తి కేంద్రం లాగే 6 ఎకరాల్లో నిర్మించనున్న స్టేడియం కూడా అత్యుత్తమంగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మునిసిపల్ కమిషనర్ రవీంద్రబాబు, గ్రీన్‌కో ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, కర్నూలు ఆర్డీఓ సందీప్‌కుమార్, గ్రీన్‌కో అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విధులకు హాజరుకాని సచివాలయ సిబ్బంది

– సమయ పాలన పాటించని అధికారులు

– పర్యవేక్షించని అధికారులు – సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి



డిజిటల్ అసిస్టెంట్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న గ్రామస్థులు

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మంత్రాలయం మండల పరిధిలోని వగరూరు గ్రామ సచివాలయ సిబ్బంది హాజరు కావడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సచివాలయంలో 8 మంది సిబ్బంది ఉన్నారు. మంగళవారం విధులకు డిజిటల్ అసిస్టెంట్ మాత్రమే హాజరైనట్లు గ్రామస్తులు తెలిపారు. గత పది రోజుల నుంచి మిగతా సచివాలయ సిబ్బంది ఉన్నారు. మంగళవారం విధులకు డిజిటల్ అసిస్టెంట్ మాత్రమే హాజరైనట్లు తెలిపారు. గత పది రోజుల నుంచి మిగతా సచివాలయ సిబ్బంది ఫేషియల్ హాజర్ వేసుకొని తమ సొంత పనులను చూసుకుంటూ, వెళ్లిపోతున్నారని తెలిపారు. అలాగే సమయ పాలన పాటించకుండా ఎప్పుడు ఇష్టం వస్తే అప్పుడు వచ్చి వెళ్లిపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ చేసిన ఫోన్‌ఎత్తకుండా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. పనులు మొత్తం వచ్చి ఉండి తిరగడం జరుగుతుందన్నారు. పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అనంతరం వారు డిజిటల్ అసిస్టెంట్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సిబ్బందిపై ఎంపిడిఓ తక్షణమే చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని కోరారు.

పత్తిలో సస్యరక్షణ చర్యలు

## చేపట్టాలి-ఏఓ.మల్లేష్ కుమార్

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** ఖరీఫ్‌సీజన్‌లో పత్తి రైతులు పత్తిలో సస్యరక్షణ చర్యలు చెప్పటాలని ఏఓ.మల్లేష్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలో పొలం పిలుస్తుంది కార్యక్రమము నిర్వహించారు. ఈకార్యక్రమం ద్వారా మండలంలో పత్తి పైరును పరిశీలించి లద్దెపురుగు,రసం పీల్చే పురుగులను గుర్తించారు.అనంతరం ఏఓ మల్లేష్ కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ సాగులో ముందస్తు వర్షాలు కురవడంతో రైతులు ముందస్తు పత్తిని సాగు చేయడం జరిగిందని,పైరు 30రోజులు దాటిందని ఇదేసమయంలో లద్దెపురుగు, రసం పీల్చే పురుగులు పైరును ఆశిస్తాయని అందుకు సస్యరక్షణ చెప్పటాలని సూచించారు. ఏఓ.మల్లేష్,ఏఇఓ హిమ బిందు, మండల టీడీపీ నాయకులు మండల కన్వీనర్ చంద్రశేఖర్, ధనుంజయ్, బాలాజీ వెంకటేష్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం కేసులో ముద్దాయికి 20ఏళ్ల జైలు శిక్ష

(మొదటి పేజి తరువాయి)

గర్భవతి అని తెలియడంతో దీనికి కారణం ముద్దాయి తెలుగు గంగాధర్ అని ఫిర్యాది ఇచ్చిన రిపోర్ట్ మేరకు ఎస్ఐ జగన్‌మోహన్ ఎఫ్ఐఆర్ (క్రైం.నం. 160/2022 యు/ఎస్ 376ఐపిసి,సెక్షన్ 5(1) ఆర్/డబ్ల్యు 6 ఆఫ్ ఫోక్సో యాక్ట్) ఫోక్సో కేసు నమోదు చేయడం జరిగింది. అప్పటి ఎస్‌డిపిఓ మహేశ్వరరెడ్డి కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి ముద్దాయిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపగా తదనంతరం ఎస్‌డిపిఓ శృతి దర్యాప్తు కొనసాగించారు. సదరు కేసుకు సంబంధించి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫోక్సో కోర్టు సివి శ్రీనివాసులు వాదనలు వినిపించగా జిల్లా మరియు సెషన్స్, ఫోక్సో కోర్టు జడ్జి విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో ముద్దాయికి 20ఏళ్ల జైలు శిక్ష, రూ.25వేలు జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు. క్రమం తప్పకుండ సాక్షులను హాజరు పరిచేలా చేసిన ఆత్మకూరు రూరల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎం సురేష్ కుమార్ రెడ్డి, వెలుగోడు ఎస్ఐ సురేష్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ పురుషోత్తంరావులను నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా అభినందించారు.

## విద్యార్థులను అభినందించిన బి.సి ఇందిరమ్మ




ప్రతిభ చాటిన విద్యార్థినీలతో బి.సి ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన బనగానపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎస్. షాహినా పర్వీన్ మరియు జి. వైష్ణవి, ఎన్. దివ్య, ఎస్. ఆఫ్రీన్‌లను మంగళవారంనాడు బి.సి ఇందిరమ్మ తమ నివాసంలో నగదు బహుమతితో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి రాజికా సత్యప్రపూర్ణలు మరియు కళాశాల అధ్యాపకులను ప్రశంశించారు. ప్రభుత్వ కాలేజీలో చదువుతూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచడం అభినందనీయమన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు కాలేజీలలో నాణ్యమైన విద్యాబోధన మౌళిక వసతులు కల్పించడం జరిగిందని ముమ్ముందు రోజుల్లో విద్యార్థులు మరింతగా రాణించేలా స్కిల్ డెవెలప్‌మెంట్ శిక్షణతోపాటు పోటీ పరీక్షలలో విజయం సాధించేలా కోచింగ్ సదుపాయం కూడా కల్పిస్తామన్నారు.

## శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి విరాళం

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్:** నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం నందవరం గ్రామ వాస్తవ్యులు కీ.శే. మంగళి జయలక్ష్మమ్మ కుమారుడు కి.శే. కుమార్ జ్ఞాపకార్థం వారి తండ్రి మంగళి రామసుబ్బన్న వారి కుటుంబ సభ్యులు ఆలయ అభివృద్ధి కోసం రూ. 1,00,016రూపాయలను విరాళంగా ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ పివి కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందజేశారు. ఆలయ అర్చకులు దాతలను సత్కరించి తీర్థప్రసాదాలను అందజేశారు.



# అలంకారప్రాయంగా "అధ్యక్ష" పదవులు

(మొదటి పేజి తరువాయి)

తారా స్థాయికి చేరుకున్నాయి. ఎమ్మిగనూరు పట్టణంలో వర్గపోరు అధికం అయ్యింది. మున్సిపల్ కౌన్సిల్ నందు ప్రదాన పదవుల్లో వున్న రెండు వర్గాలు తమది పైచెయి కావాలంటే తమది పైచెయి కావాలని దూకుడు పెంచుకుంటున్నారు. ఇదంతా పట్టన అధ్యక్ష పదవి దక్కించుకున్న వారు నాయకుల దృష్టికి వెళ్లకుండా చెయ్యాల్సిన బాద్యత ఉన్నా తనకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే అర్థం అవుతుంది.ఎదిలా ఉండగా ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇంచార్జ్‌గా బుట్టారేణుక కుర్ణి ( చేనేత ) సామాజిక వర్గం కాగా పట్టణ అధ్యక్షులు అదే సామాజిక వర్గానికి కాకుండా బిసి కులాలకు ఎవరికిచ్చినా బాగుంటుదనేది రాజకీయ విశ్లేషకులు బావిస్తున్నారు. వైకాపాలో బలంగా ఉన్న ఎర్రకోట చెన్నకేశవరెడ్డి దగ్గర నాడు నోరు విప్పని నాయకులు, కార్యకర్తలు నేడు వివాదాలకు చేరుకున్నారంటే ఎంత వరకు బుట్టాకు విలువలు ఇస్తున్నారో తెలుస్తుంది. పట్టణంలో ఇలానే ఉంటే గ్రామాల్లో మరింత దారుణ పరిస్థితులు నడుస్తున్నా యి. ఎవరిని కలుపుకుని పొయ్యే నాయకులు కనుమరుగు అయ్యారు.. నాడు చెన్నకేశవుడు ఏ ఊరికి ఆ ఊరు నాయకులు, కార్యకర్తలతో సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కార దిశగా వెళ్లేవారు. అలాంటిది గ్రామ స్థాయి నాయకులను వీడి మండల నాయకులు అంటూ ముగ్గురు, నలుగురుతో రాజకీయాలు నడుస్తుండడంతో వైకాపా గ్రామాల్లో పట్టు కోల్పోతూ వస్తుంది. రాజకీయాలు మారాయి.. ఒకరి మాట ఇంకోరు వినే స్థాయిలో ఎవరూ లేరు ఇలాంటి పరిస్థితులను బట్టి అందరూ మన వారు అనుకుంటేనే రాజకీయ పార్టీలకు మనుగడ ఉంటుంది.ఇక పోతే ఇటీవలనే అధికార కూటమిలో ముఖ్యంగా తెలుగుతమ్ముళ్ల మద్య విబేదాలు తారాస్థాయికి చేరుకుని పార్టీకి, వారికున్న పదవులకు రాజీనామాలు చేసిన వారు ఉన్నారు. బయటకు రావాలని యోచనలో మరీ కొందరు ఉన్నారు ఈ నేపద్యంలో వారు నాలుగేళ్ళ కూటమి పాలనా అధికారాన్ని దిక్కరించి బయట పడుతుంటే వారితో కలిసి మంతనాలు చేపట్టి వైకాపాలో తీసుకువస్తే ఏం నష్టం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి ఎమ్మిగనూరు వైకాపాలో కొట్టోచ్చినట్టు కనిపిస్తుంది. ఎమ్మిగనూరు పట్టణంలో కొందరు కౌన్సిలర్లు ఓ యువనాయకుడి చేష్టలతో వైకాపాకు దూరం అయ్యారనే మున్సిపల్‌లో చక్రం తిప్పే ఆయువకుడు వల్ల చేజారి పోయిన కౌన్సిలర్లు పట్ల తమకేమి అన్నట్టు ఉన్నా పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్తవారిని చేర్చుకునే పనిలో కూడా నిమగ్నం కాలేక పోతున్నారు. ఇలానే నందవరం, గోనెగండ్ల మండలాల్లో టిడిపిలో అలకపాన్పు ఎక్కిన వారిపై దృష్టి సారించకపోవడం కూడా 2029 ఎన్నికల్లో వైకాపాకు ఆయా మండలాలో తీరని నష్టం కలుగుతుందనే చెప్పవచ్చు పార్టీలో ఉన్నవారినే వద్దనుకుంటున్న నాయకులు కొత్తవారికి ఎలా అవకాశం అందిస్తారనే భావన లేకపోలేదు. 2024 ఎన్నికల్లో ఎమ్మిగనూరు రాజకీయాలతో 40 ఏళ్లకు పైబడి చక్రం తిప్పిన మాజీ మంత్రి బివి కుటుబం నుండి వచ్చిన తనయుడు బివి జయనాగేశ్వరరెడ్డి 2024 ఎన్నికల ముందు ఎమ్మిగనూరు రాజకీయా ల్లోకి అడుగు పెట్టిన బుట్టారేణేకపై గెలుపును చావు తప్పి కన్నులొట్ట బోయినట్లు విజయం అందుకు న్నారు. బుట్టా నాన్ లోకల్ అంటూ వైకాలో హెమా హేమీలు అందరూ బివికి మద్దతుగా నిలబడటం మేకాక, బుట్టా సామాజిక వర్గం అయిన చేనేత వార్డులన్నీ బుట్టాకు ఓట్లు వెయ్యలేదు అయినా కూడా కేవలం 13 వేల పైచిలు ఓట్లు తో ఓటమి చవి చూడాల్సి వచ్చింది. ఇక ఎన్నికల సమయంలో పార్టీలో కుంపట్లు పెట్టే వారు ఎవరు ఉన్నది నాడు కొత్తగా వచ్చిన అమెకు తెలియక ఇలా ఓడిపోయ్యారు అనేది కూడా సానుబూతి ఉంది. 2029 ఎన్నికల్లో ఎమ్మిగనూరు నియోజకవర్గం వైకాపాకు దక్కాలంటే పార్టీలో ప్రక్షాళన చెయ్యక తప్పదు.. అందరిని కలుపుకునే నాయకులు ఉండాలి. వర్గబేదాలతో ముం దుకు పోతే గెలుపు సంగతులు అంతే.. వైకాపా అధికారంలో లేకున్నా బుట్టా కార్యాలయం నుండి ఒక ఫోన్ కాల్ చేరిందా చీమలదండుగా వచ్చె జగనన్న అభిమానులను, కార్యకర్తలు, నాయకులు అందరిని ఆ కుటంబం దూరం చేసుకుంటే రానున్న రోజుల్లో గెలుపు అనేది కష్టతరం అనే చెప్పవచ్చు, ఇప్పటికైనా వివిధ విభాగాల్లో ఉన్న అధ్యక్షులు, మండల, పట్టణ అధ్యక్షులు పార్టీ శ్రేణులను కలుపుకుని పొయ్యేలా చూడాల్సిన బాద్యతలు వైకాపా ఇంచార్జ్ బుట్టా పై ఉంటాయి కావున ఆవైపుకు అడుగులు వేస్తే జరిగే నష్టాలకు బదులు గెలుపు గుర్రంగా దూసుకు పోవచ్చు..



- మా పాఠశాలను కొనసాగించండి..
- అధికారులకు పెద్దవంగలి ఎస్సీ కాలనీవాసుల మొర..

# మా పాఠశాలను రద్దు చేయవద్దు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దవంగలి గ్రామంలోని ఎస్సీ కాలనీలో 1994వ సంవత్సరంలో ఏర్పాటు చేసిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను రద్దూ చేయకుండ, కొనసాగించాలని కాలని వాసులు సంబంధిత అధికారుల ను వేడుకుంటున్నారు. ఎస్సి కాలని లో పాఠశాల ఏర్పాటు కు కాలనికి చెందిన జ్ఞానముని అనే వ్యక్తి స్థలం విరాళంగా ఇచ్చి తోడ్పాటు అందించారని, అలాంటి పాఠశాలను ప్రభుత్వం రద్దు చేస్తామనడం మాకు ఏంతో భాద కలిగిస్తుందని కాలని వాసులు వేడుకుంటున్నారు. పెద్దవంగలి గ్రామంలో ప్రధాన ఏలిమెంటరీ పాఠశాలను మోడల్ పాఠశాలగా ప్రభుత్వం ప్రకటించడంతో, ఎస్సి కాలనిలోని పాఠశాలలో ఉన్న కొద్ది మంది విద్యార్థులను ఆ పాఠశాలకు బదిలి చేసి మా పాఠశాలను రద్దు పరచడాన్ని మేము అందరం వ్యతిరేకిస్తున్నామంటున్నారు. ఎస్సి కాలనీలో పాఠశాలలో సుమారు 10 మంది విద్యార్థులుం డగా వారిలో నలుగురిని ప్రధాన పాఠశాలకు బదిలి చేయగా, మరో నలుగురు ఇతర ప్రైవేటు పాఠశాలలో చేరారు. దీంతో ఇద్దరు విద్యార్థులు మాత్రమే పాఠశాలలో ఉన్నారు. ఐతే ఈ పాఠశాల రద్దు చేస్తున్నామని చెప్పడంతో విద్యార్థులు లేదని పాఠశాలను కొనసాగిస్తే కాలనిలో మరికొంత మంది విద్యార్థులు పాఠశాలలో రాలేదని, పాఠశాలను కొనసాగిస్తే కాలనిలో మరికొంత మంది విద్యార్థులు పాఠశాలలో చేర తారని కాలనీ వాసులు వాదిస్తున్నారు. ఏదీఏమైన కానీలో ఉన్న పాఠశాలను కొనసాగించాలని ఎస్ఎంసి ఛైర్మన్ సతీష్, కాలనీవాసులు స్టిఫెన్బాబు, అనిల్ కుమార్, దానమ్మ తదితరులు సోమవారం పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయుడు సుబ్బయ్యను కొరారు.

**మోడల్ పాఠశాల ఏర్పాటు కావడంతో విద్యార్థులను బదిలి చేశాం.. ఎంఈఓ అనురాధ :** గత ప్రభుత్వం అమలు చేసిన జిఓ 117కు ప్రత్యామ్నాయంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన జిఓ ప్రకారం ప్రతి గ్రామ పంచాయితీలో మోడల్ ప్రైమరీ పాఠశాల, ఒకఫౌండేషన్ పాఠశాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనసాగాతాయని, ఏ పాఠశాల కూడా రద్దు కాదని ఎంఈఓ అనురాధ , అనురాధ తెలిపారు. మోడల్ ప్రేమ రి పాఠశాలలో 1+4ఫౌండేషన్ పాఠశాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనసాగాతాయని, ఏ పాఠశాల కూడా రద్దు కాదని ఎంఈఓ అనురాధ తెలిపారు. మోడల్ ప్రైమరి పాఠశాలలో1+4 ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తారని, ఫౌండేషన్ పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడు విధులు నిర్వహిస్తారన్నారు. ఈ ఫౌండేషన్ పాఠశాలను అంగన్వాడి పాఠశాలతో కలిపి 1.2తరుగతులు మాత్రమే కొనసాగుతాయన్నారు.







## ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు కిట్లు అందజేత



**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకం ద్వారా విద్యార్థులకు కిట్లను స్థానిక టిడిపి నాయకులతో పాటు విద్యాశాఖ అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాల నందు మండల టిడిపి అధ్యక్షుడు ముమ్మడి లాయర్ కృష్ణారెడ్డి విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు,నోటి పుస్తకాలు, యూనిఫాం బ్యాగు, బెల్టు, షూ లతో కూడిన కిట్లను విద్యార్థులకు అందజేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల కోసం ప్రభుత్వం పాఠశాలకు తెరచిన వెంటనే పంపిణీ చేసి విద్యార్థుల ఉన్నతికి పునాది వేసేలా చర్యలు తీసుకుంది అని అన్నారు. పాఠశాల పునః ప్రారంభం రోజునే విద్యా కిట్లు అందుకోవడం పట్ల విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. పాఠ శాల ప్రిన్సిపాల్ అబ్దుర్ రాఫీ, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు బైరెడ్డి లక్ష్మిరెడ్డి, కో క్లస్టర్ బైరెడ్డి మధుసూదన్ రెడ్డి యూనిట్ ఇన్చార్జి జాకిర్ ఖాన్, బూత్ కన్వీనర్లు అంజా ద్, నందయ్యలు పాల్గొన్నారు.

# అనాధ పిల్లల కొరకు స్పెషల్ డ్రైవ్

**కర్నూలు, మేజర్న్యూస్ :** ఆధార్ కార్డు లేని అనాధ పిల్లల కొరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి లీలా వెంకట శేషాద్రి తెలిపారు. మంగళవారం నగరంలోని వెంకటరమణ కాలనీలో పంప్హౌస్ ఎదురుగా ఉన్న ఇందిరానగర్ నందు సాథి కమిటీ మెంబర్స్ నిర్వహించిన తనిఖీలలో 22మంది ఆధార్ కార్డు లేని పిల్లలను గుర్తించారు. వీరందరిని సాథి కమిటీ వారు కర్నూలు న్యాయ సేవా సదన్ నందు సాథి కమిటీ చైర్మన్ లీలా వెంకట శేషాద్రి ముందు హాజరు పరిచారు. వీరిలో 1-5సం॥లు గల ఆడ పిల్లలందరిని వారి చదువు కొరకు, వారి ఉజ్వల భవిష్యత్తు కొరకు పెద్దపాడు నందు బాలసదన్లో, మగ పిల్లలను పుల్లారెడ్డి కాలేజీ ట్రస్టు ఆధ్వర్యంలో నడుస్తున్న విజ్ఞాన పీఠంలో చేర్పిస్తారని చెప్పారు. వారికి మెరుగైన విద్య అందించడంతో పాటు వారందరికి ఆధార్ కార్డులు ఇప్పించే ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సందర్భంగా లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవల అథారిటీ 13-05-2025న సాథి ప్రచార పత్రాన్ని 'సర్వే ఫర్ ఆధార్ అండ్ యాక్సెస్ టు ట్రాకింగ్ అండ్ హోలిస్టిక్ ఇంక్లూజన్'ను ప్రారంభించిందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న అనాధ పిల్లలను గుర్తించడం, మద్దతు ఇవ్వడం ఈ ప్రచారం యొక్క ప్రధాన లక్ష్యమని, ఆధార్ నమోదు, చట్టపరమైన సహాయం, సంక్షేమ పథకాలకు అనుసంధానం చేయడం జరుగుతుందన్నారు. ఏ బిడ్డకు చట్టపరమైన గుర్తింపు లేదా హక్కులు మరియు హక్కులను పొందే అవకాశం లేకుండ ఉండకుండ చూసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మల, డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లీలా వెంకట శేషాద్రి

## మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**ఓర్వకల్లు, మేజర్న్యూస్ :** మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్లో 7, 8, 9, ఇంటర్ ప్రవేశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జోషి అవార్డ్స్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏపిఎం.ఏపిఎం.ఏపిసిఎఫ్ఎస్ఎస్.ఇన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తు చేసుకున్న ప్రింట్ఔట్ను ఓర్వకల్లులోని ఆదర్శ పాఠశాలలో ఈ నెల 20వ తేదీలోపు అందచేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 24వ తేదీ ప్రవేశ పరీక్ష ఉంటుందని 20వ తేదీ ఫలితాలు వెల్లడించి 26న రోస్టర్ మరియు మెరిట్ ఆధారంగా సీట్లను భర్తీ చేస్తామని తెలిపారు. జూనియర్ ఇంటర్మీడియట్ కళాశాల విద్యార్థులకు, పదవ తరగతి మెరిట్ ప్రకారం ప్రవేశం ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## వాల్మీకి బోయలను ఎస్టి జాబితాలో చేర్పించాలి



**కల్లూరు, మేజర్ న్యూస్ :** వాల్మీకి బోయలను ఎస్టి జాబి తాలో చేర్పించా లని ఏపివిబిఎస్ జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జు న్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వాల్మీకి బోయల ఎస్ టిలో చేర్చేవరకు పోరాటం ఆ గకూడదన్నా రు. ఎస్టి సాధనకై ఈ నెల 22 న ఆదివారం విజయవాడలో సమావేశం జరుగనుందని ఈ సమావేశానికి పార్టీలకు అతీతంగా ఎమ్మె ల్యేలు, ఎంపిలు, ఎమ్మెల్సీలు, వాల్మీకి ఫెడరే ్షన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వాల్మీకి సంఘాల సీనియర్ నాయకు లు, ఎస్ టి ఉద్యమకా రులు, వాల్మీకి సోదరులు అధి క సంఖ్యలోహాజరుకావలని పిలుపునిచ్చారు.

# కూటమి ప్రభుత్వం వాగ్ధానాలు అమలు చేయడంలో విఫలం



పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

**కర్నూలు, మేజర్న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి నాగరాముడు, జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు విమర్శించారు. మంగళవారం స్థానిక సిఆర్ భవన్ నందు ఈ నెల 15 నుండి జూలై 15వరకు ఏఐవైఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి, నిరుద్యోగ భృతి సాధనకై ఐదులక్షల అర్జీలను రాష్ట్ర గవర్నర్, సిఎంకు పంపించే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024ఎన్నికలకు ముందు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబునాయుడు వైసిపి ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిగా మోసం చేసిందని, 40ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న నన్ను గెలిపిస్తే రాష్ట్రంలో సంపద సృష్టించి 20లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని, అలా చేయలేని పక్షంలో ప్రతి నిరుద్యోగికి రూ. 3వేలు నిరుద్యోగ భృతి ఇస్తానని హామీ ఇచ్చి ఏడాది పూర్తయిన ఒక్క డిఎస్సి నోటిఫికేషన్ మినహాయించి ఏ నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటన్నారు. యువగళం పాదయాత్రలో నిరుద్యోగ భృతికి ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పిన విధంగా నిరుద్యోగ భృతికి ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పిన విధంగా నిరుద్యోగ భృతి ఇప్పటివరకు ప్రతిఒక్కరికి రావలసిన రూ. 3600లుతో పాటు ప్రతి నెల రూ. 3వేలు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపునివ్వడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఈ నెల 20న కలెక్టరేట్ వద్ద అర్జీలు పంపే కార్యక్రమం ఉంటందని కావున యువతీ, యువకులు, నిరుద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు నాగరాజు, బీసన్న, నాయకులు చంటి, కాసీం, అఖీల్, శివ, రాజేష్, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 5 నుంచి 15 ఏళ్లు దాటిన పిల్లలు ఆధార్
# అప్‌డేట్ చేయించుకోవాలి
### – నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్‌కు సంబంధించి 5 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలు దాటిన పిల్లలు తప్పనిసరిగా ఆధార్ అప్‌డేట్ చేయించుకోవాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎల్‌పిఓ శివారెడ్డి, జిఎస్‌డబ్ల్యూఎస్ సమన్వయకర్త ఖాదర్, ఆధార్ రీజినల్ కార్యాలయ సిబ్బంది దామోదర్, ఎల్‌డిఎం రవీంద్ర కుమార్, డిఈఓ జనార్ధన్ రెడ్డి, ఐటిడిఎస్ పిడి లీలావతి, డిఎంహెచ్‌ఓ డా.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ఆధార్ ఉన్న చిన్నారులు తప్పనిసరిగా రెండుసార్లు (5 నుంచి 7 సంవత్సరాల, 15 నుంచి 17 సంవత్సరాల మధ్యలో ఉన్నవారు) ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని తెలిపారు. 5 నుంచి 15 ఏళ్లు దాటిన చిన్నారులు ప్రతిఒక్కరు ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ తప్పనిసరిగా చేసుకోవాలని తెలిపారు. ఉచితంగా బయోమెట్రిక్ అప్‌డేట్ చేసుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు పోటీ పరీక్షలు రాసే అవకాశం ఉన్న నేపథ్యంలో తప్పనిసరిగా ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్ చేసుకునేలా అవగాహన కల్పించాలని డిఈఓను ఆదేశించారు. 7 నుంచి 17 సంవత్సరాలు దాటిన వారు రూ.100 రుసుముతో ఆధార్ అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు ఇందుకు అవసరమైన శిక్షణను ఎస్‌విఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని పోస్టల్ అధికారులను ఆదేశించారు. అప్పుడే పుట్టిన నవజాత శిశువులు, ఆసుపత్రి నుంచి డిస్చార్జ్ అయిన వెంటనే తాత్కాలిక జనన ధృవీకరణ పత్రం అందించేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్‌ఓను ఆదేశించారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో చంటి పిల్లలు సంబంధించిన వివరాల్లో వ్యత్యాసాలు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆధార్ కేంద్రాల నిర్వహణ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాని ఎల్‌డిఎంను ఆదేశించారు.

### విజయవంతంగా ఎన్‌సిడి 3.0 సర్వే పై
## లాట్ క్వాలిటీ అసెస్మెంట్



మాట్లాడుతున్న కెఎంసి ప్రిన్సిపల్ డా చిట్టి నరసమ్మ

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని ఐదు గ్రా మాల్లో నాన్ కమ్యూనకబుల్ వ్యాధుల 3.0సర్వేపై విజయవంతంగా క్వాలిటీ అసెస్మెంట్ సర్వే నిర్వహించామని కమ్యూనిటీ మెడిసిన్ విభాగపు అధిపతి డాక్టర్ సుధా కుమారి, ప్రొఫెసర్ సింధియ శుభప్రదలు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రిన్సిపల్ సెక్రటరీ, డిఎంఈ ఆదేశాల మేరకు మెడికల్ కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ సూచనలు, సలహాలతో కమ్యూనిటీ మెడిసన్ విభాగం ఆద్వర్యంలో జిల్లాలో ఐదు గ్రామాల్లో ఐదు మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 7మంది పీజీలు, 50మంది ఇంటర్న్ వైద్యుల బృందం ఆద్వర్యంలో లాట్ క్వాలిటీ అసెస్మెంట్ సర్వే నిర్వహించడం జరిగిందని తెలిపారు. గతంలోనే నాన్ కమ్యూనిక`బుల్ డిసిజెస్ 3.ఓ సర్వే జరిగిన విధానాన్ని ఎంత మేరకు సమర్ధవంతంగా నిర్వహించడం జరిగిందన్న దానిపై క్వాలిటీ అసెస్మెంట్ చేశామని వారు తెలిపారు. జిల్లాలోని బుక్కాపురం, గోరంట్ల, సి బెళగల్, చింతమాన్ పల్లి, అరెకల్ , మాచాపురం గ్రామాల్లో రాండంగా 600శాంపిల్స్ అసెస్మెంట్ కొరకు ఎంపిక చేసుకోవడం జరిగిందని గ్రామాల్లో వారి ఇళ్ల వద్దకు వెళ్లి వైద్య బృందం మళ్లీ పరీక్షలు చేసి గతంలో జరిగిన సర్వేపై అసెస్మెంట్ చేయడం జరిగిందన్నారు. క్వాలిటీ అసెస్మెంట్ సర్వేపై కూడా మళ్లీ అసోసియేట్ ప్రొఫెసర్ల ఆద్వర్యంలో పర్యవేక్షణ చేయించడం జరిగిందని తెలిపారు. సేకరించిన 600శాంపిల్స్‌ను విశ్లేషణ చేసి పై అధికారులకు నివేదిక అందిస్తామని వారు తెలిపారు. ఈ సర్వేలో అసోసియేట్ ప్రొఫెసర్లు డా అరుణ, డా రేణుక, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా పుష్పలత, డా ప్రవీణ్, డా వైష్ణవి, డా ప్రసన్న, రాణి లెక్చరర్ సురేష్ కుమార్, సూపర్‌వైజర్ సాయిరాం, పీజీలు డా అపర్ణ, డా మౌనిక, డా నర్మద, డా కార్తీక్, డా సబిహ, డా సౌమ్య, డా నస్రత్‌లు పాల్గొన్నారు.

## సమీక్ష సమావేశంలో ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి



సమావేశంలో పాల్గొన్న ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** విశాఖపట్నంలోని విఎంఆర్‌డి కార్యాలయం నందు మంగళవారం జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈనెల 21వ తేదిన విశాఖలో జరిగే యోగాంధ్ర ఏర్పాట్లపై విశాఖపట్నంలోని విఎంఆర్‌డి కార్యాలయంలో మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, చైర్మన్‌లు ఇతర ప్రజాప్రతినిధులతో పాటు ఉన్నతాధికారులతో పాటు ఏపి విత్తనాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా పగడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. భారత ప్రధాని నరేంద్రమోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడులు పాల్గొనే యోగాను సాధనగా కాక, జీవన శైలిగా ప్రజలలోకి తీసుకెళ్ళే దిశగా అందరూ కృషి చేయాలని ఆకాంక్షిస్తూ ప్రతి ఒక్కరు యోగా దినోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏపి రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఏపి రాష్ట్ర మంత్రి బీసి.జనార్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు అరికట్టాలి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** నగరంలోని ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులను అరికట్టాలని కోడుమూరు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ అనంతరత్నం మాదిగ, ఐఎన్ యుసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎం ఖాద్రి పాషా, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సి సెల్ చైర్మన్ ఎడ్లూరి లాజరస్‌లు అన్నారు. మంగళవారం డిఈఓ ఎస్ శామ్యూల్ పాల్‌ని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తల్లికి వందనం స్కీం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమంది విద్యార్థుల తల్లుల ఖాతాలోకి నగదు చేయడం జరిగిందని, అయితే ఇది అదనుగా చూసుకుని ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం వారు అక్రమంగా అధిక ఫీజులు పెంచడం జరిగిందని కొంతమంది విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ఎందుకు ఈవిధంగా ఫీజులు పెంచారని అడుగగా మీకు ఉచితంగా తల్లికి వందనం ద్వారా నగదు వస్తుందని కావున మేము ఫీజులు పెంచామని కొన్ని ప్రైవేటు సంస్థలు చెప్పకనే చెబుతున్నాయన్నారు. కావున ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి ప్రైవేటు స్కూళ్లలో అధిక ఫీజులు అరికట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షలలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, కుమార్‌లు తదితరులు పాల్గొన్నారు.



డిఈఓకు వినతిపత్రం అందచేస్తున్న కాంగ్రెస్ నాయకులు

## ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గుచూపాలి



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** ఎరువులు, పురుగుల మందుల వాడకాన్ని రైతులు తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గుచూపి నాణ్యమైన దిగుబడులు సాధించాలని మండల వ్యవసాయ అధికారి ప్రసాద్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని రాయమాల్పురం, మునగాల గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ ఏడాది సరైన సమయానికి వర్షాలు కురుస్తున్న సందర్భంగా రైతులు వరి సాగుకు పచ్చిరొట్టె ఎరువులైన జీలుగ లేదా పిల్లిపెసర, మినుము సాగు చేయాలని అన్నారు. దీని వల్ల భూమిలో కర్బన శాతం పెరిగి నేల సారవంతమవుతుందన్నారు. అలాగే వరి గట్లపై కంది లేదా కూరగాయల సాగుతో అదనపు ఆదాయం పొందవచ్చని అన్నారు. ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అలాగే వరిలో ఎన్‌డిఎల్‌ఆర్ 7, ఆర్ఎన్ఆర్ 15048 రకాలు ఖరీఫ్‌లో అనుకూలమైనవని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మనోహర్, గ్రామ వ్యవసాయ సహాయకులు కిరణ్ కుమార్, ఆయా గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** విద్యుత్ అభివృద్ధి పనుల్లో భాగంగా నేడు (బుధవారం) విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏపిఎస్‌పి డిసిఎల్ ఈఈ శేషాద్రినాయుడు, డిఈఈ నాగ ప్రసాద్‌లు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అశోక్ నగర్, వెంకటరమణ కాలనీ, అమీనా అబ్బాస్ నగర్‌లో విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. కోడుమూరు రోడ్డులోని మల్లా రెడ్డి వెంచర్, సెయింట్ క్లారిటీ పాఠశాల ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం కలుగుతుందని తెలిపారు. ప్రజలందరు సహకరించాలని కోరారు.

## పొలం పిలుస్తోంది



సమావేశంలో మాట్లాడుతున్న ఏఓ

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని మోత్కూరు, మాధవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల ఏఓ స్వాతి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ స్వాతి మాట్లాడుతూ రైతులు అన్నదాత సుఖీభవ కోసం ఈకెవైసి చేసుకోవాలని అన్నారు. భూసార పరీక్షల ఫలితాల మేరకు ఎరువులను వాడాలని తెలిపారు. అధికంగా ఎరువులు వాడరాదని సూచించారు. అధిక మోతాదులో ఎరువుల వాడటం వల్ల నేలకు, పంటలకు మంచిది కాదని తెలిపారు. రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజానిజాలు తెలుసుకోండి

**– పూర్వీకుల నుండి వచ్చిన ఆస్తులే**
**– ఎవరూ పొలాలు కబ్జా చేయలేదు**
**– వైకాపా మండల అధ్యక్షుడు బెట్టన్నగౌడు**

**కోసిగి మేజర్ న్యూస్:** నిజానిజాలు తెలుసుకొని పత్రికల్లో రాయాలని వైకాపా మండల అధ్యక్షులు బెట్టన్నగౌడు అన్నారు. మంగళవారం గ్రామపరిధిలో ఉన్న పొలాలను కబ్జా చేసినట్లు పత్రికల్లో రావడం జరిగిందన్నారు. ఎవరిపొలాలను కబ్జా చేయలేదని మా పూర్వీకుల నుండి వచ్చిన 800ఎకరాలు భూమి ఉంది అన్నారు. మా బంధువులకు కూడా పొలాలు



న్నా.. వారు అమ్ముకొని వెళ్ళిపోవడం జరి గింది మాకున్న భూములు మేము సాగుచేసు కుంటున్నా మన్నారు. సర్వేనెంబర్లతోపాటు భూకబ్జా చేసినట్లు ఆరోపణలు చేయడం తగదన్నారు. ఆ సర్వే నెంబర్లు కు మాకు సంబంధం లేదని ఆ సర్వే నెంబర్లలో వేరే రైతులు ఉన్నారన్నారు. నాతోపాటు మురళీరెడ్డి, గంగాధర్‌రావుస్వామి అనేవారుకూడా కబ్జాచేశారని ఆరోపణలు రావడం బాధాకరమన్నా రు. అలా కబ్జా చేసింటే రుజువుచేసేందుకు మీరు సద్దంగా ఉన్నారా.. మేము ఆధారాలతో ముందుకు వస్తామన్నారు. అలాగే కబ్జాచేసినవారు కోర్టుకు వెళ్ళవచ్చని.. అంతేగాని తమపై ఇష్టానుసారంగా ఆరోపణలుచేస్తే వారిపై కోర్టుకెళుతామని పరువునష్టదావా వేస్తామని బెట్టన్నగౌడు హెచ్చరించారు. సివిల్స్‌కు సంబంధించిన భూముల వ్యవహారంలో పోలీసులు క్రిమినల్ కేసులు పెట్టడం చట్టవిరుద్ధం అన్నారు. శ్రీరామలింగేశ్వస్వామి దేవాలయానికి సంబంధించిన సెంటుభూమిని కూడా తీసుకోలేదని దేవుడికి సేవచేస్తున్నామన్నారు. కావున నిజానిజాలు తెలుసుకొని రాయాలని ఆయన కోరారు.

## కరిముల్లా మృతికి నివాళి అర్పించిన బి.సి రాజారెడ్డి



నివాళులు అర్పిస్తున్న బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని కరీంబాగ్ కాలనీకి చెందిన పండ్లాపురం కరిముల్లా (చికెన్ వలి) అనారోగ్యంతో సోమవారం మరణించడంతో బి.సి రాజారెడ్డి మంగళవారం ఉదయం బి.సి రాజారెడ్డి కరిముల్లా ఇంటికి చేరుకొని వారి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రాగాఢసానుభూతిని వ్యక్తం చేశారు.

# వెన్నుపోటు పుస్తకం ఆవిష్కరణ



వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వైకాపా నేతలు, నాయకులు, కార్యకర్తలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్‌:** కూటమి పాలనపై ఏడాదిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కూటమి ప్రభుత్వం తీరును వివరిస్తూ వెన్నుపోటు పుస్తకాన్ని మంగళవారం స్థానిక వైయస్ఆర్‌సిపి కార్యాలయంలో జిల్లా వైకాపా నాయకులు దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి, వెల్దుర్తి మండల కన్వీనర్ బొమ్మన రవీంద్రనాథ్‌రెడ్డిలు వైకాపా నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు ఏది అని ప్రశ్నిస్తే రెడ్‌బుక్ పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. చంద్రబాబు ఏడాది పాలన అంతా మోసాలు, అరాచకాలే కనిపిస్తున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు కూటమి ప్రభుత్వంపై పోరాడుతామన్నారు. జగన్ అంటే ఓ నమ్మకం...చంద్రబాబు అంటే మోసం, అరాచకాలను ప్రజలలోకి తీసుకెళ్తారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రవేశపెట్టిన పథకాలను వెన్నుపోటు పుస్తకం ద్వారా ప్రజలకు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దాదిపోగు సుంకన్న, మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ ముత్యాల శైలజ, మల్లెపల్లి సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, అల్లుగుండు శ్రీరామ్‌రెడ్డి, బుక్కాపురం పరమేశ్వర్‌రెడ్డి, నర్సాపురం కృష్ణారెడ్డి, రామళ్ళకోట రాధాకృష్ణారెడ్డి, డీలర్ శీను, రత్నపల్లి మల్లికార్జున, కృష్ణాపురం, ఎల్లస్వామి, సుదేపల్లె వెంకటేశ్వర్‌రెడ్డి, సిద్దనగట్టు ముని, వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ ఈకేవైసీ పై ఆందోళన అవసరం లేదు

**మండల వ్యవసాయ అధికారి రాజేష్**



మాట్లాడుతున్న వ్యవసాయశాఖ అధికారి రాజేష్

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ కొరకు రైతులు ఈకేవైసి చేయించుకొనుటకు రైతుసేవా కేంద్రం నందు సందప్రదించాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయశాఖ అధికారి రాజేష్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈనెల 21వ తేదిన అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు డబ్బు జమ చేయడం జరుగుతుందని, సమయం తక్కువగా ఉన్నందున ప్రభుత్వం ఇప్పటి వరకు రైతులు రకరకాల ద్వారా ఈకేవైసి చేసి ఉన్నారని, వాటి వివరాలను సేకరించి ఈకేవైసి పెండింగ్ ఉన్న రైతులను మాత్రమే చేయించాలన్నారు. ప్యాపిలి మండలంలో 207 మంది రైతులు మాత్రమే ఈకేవైసి పెండింగ్‌లో ఉన్నాయని, సంబందిత రైతులు మాత్రమే మండలంలోని రైతు సేవా కేంద్రాల నందు సంప్రదించి ఈకేవైసి చేయించుకోవాలసి ఉంటుందన్నారు. కావున రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## దళారుల మాటలు నమ్మి మోసపోకండి

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః**

జిల్లాలోని మెడికల్ కళా శాలలో వివిధ పోస్టుల భర్తీపై నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలని దళారుల మాటలు నమ్మి మోసపోకూడదని కెఎంసి ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రలోబాలకు గురి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే 19న జరుగుతున్న కౌన్సిలింగ్‌లో కార్డియాలజీ టెక్నీషియన్ పోస్టులకు కౌన్సిలింగ్ ఉండదన్నారు. కార్డియాలజీ టెక్నీషియన్ పోస్టుల కౌన్సిలింగ్ తేదీ మరలా ప్రకటిస్తామని తెలిపారు. సర్టిఫికేట్స్ జెన్యూన్ అని తేలిన తర్వాతనే వేతనాలు చెల్లిస్తామని సర్టిఫికేట్లు ఫేక్ అని తేలితే వారిపై క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని తెలియజేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

**కాంప్లెక్స్ ఛైర్మన్ అన్వర్‌బాషా**



విద్యార్థికి పుస్తకాలు అందిస్తున్న ఛైర్మెన్, గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది

**ప్యాపిలి, మేజర్‌న్యూస్‌:** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచి, వారికి మంచి భవిష్యత్తును కల్పించాలని కాంప్లెక్స్ చైర్మన్ అన్వర్‌భాషా అన్నారు. మండల పరిధిలోని చంద్రపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం హుస్సేనాపురం స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ అన్వర్‌భాషా, గ్రామ పెద్దలు, విద్యావంతుల సమక్షంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్వర్‌భాషా మాట్లాడుతూ ఆదర్శ ప్రాథమిక పాఠశాలగా మీ గ్రామ పాఠశాల మార్పు చెందిందని, పాఠశాలలో హెచ్‌ఎంతో పాటు తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉంటాడని, కావున గ్రామంలో పిల్లలందర్నీ మీ పాఠశాలలోనే చేర్పించాలన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే ఉచిత యూనిఫాం, పుస్తకాలు, షూ, బెల్ట్, సాక్స్ అన్ని దాదాపు రూ.15వేలు విలువ చేసేవి ఉచితంగా ఇవ్వడమే కాకుండా మంచి మద్యాహ్న భోజన వసతి, ఉపాధ్యాయులచే విద్యార్థులకు విద్యాభోదన చేయడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులను ఆయన కోరారు. అనంతరం పిల్లలకు కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం అబ్దుల్‌లతీఫ్, ఉపాధ్యాయులు రుక్మిణి, మురళీ, సర్వజ్ఞమూర్తి, గ్రామస్తులు మాజీ సర్పంచ్ ఆదినారాయణ, మాజీ ఎంపిటిసి రామయ్య, రామకృష్ణ, ప్యాపిలి మండల టిడిపి ఉపాధ్యక్షులు సుదీప్, సురేంద్రలు పాల్గొన్నారు.

## జిల్లాలో విస్తృతంగా కార్డెన్ సెర్చ్

**– సరైన ధృవపత్రాలు లేని 83 మోటర్ సైకిళ్లు, 114మద్యం సీసాలు, 3 ఆటోలు స్వాధీనం**



స్వాధీనం చేసుకున్న వాహనాలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ, ఆత్మకూరు, నంద్యాల, డోన్ సబ్ డివిజన్‌లో జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు మంగళవారం కార్డెన్ సర్చ్ నిర్వహించారు. అనుమానితు లు, నేర చరిత్ర గలవారు, రౌడీ షీటర్ల ఇళ్లల్లో సోదాలు నిర్వహిం చి అక్రమ మద్యంతో పాటు సరైన ధృవపత్రాలు లేని వాహనా లను స్వాధీనం చేసుకున్నారు. అనుమానితుల వేలిముద్రలను మొబైల్ సిస్టమ్ చెక్‌డివైజ్ ద్వారా పరిశీలించారు. సరైన ధృవపత్రాలు లేని 83 మోటర్ సైకిళ్లు, 114 క్వార్టర్ సీసాల అక్రమ మద్యం, 3 ఆటోలు, 10 బీర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. కార్డెన్ సర్చ్ అనంతరం గ్రామాల్లో ప్రజలతో సమావేశం నిర్వహించి అల్లర్లకు పాల్పడకుండా ఐక్యమత్యంగా ఉండాలని పోలీసులు సూచించారు. సమస్యలు వస్తే పోలీసులకు తెలియజేయాలని అన్నారు. సమాజంలో జరిగే సైబర్ నేరాలు, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా స్టేషన్ల పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయక నిధి చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న ఎన్ఎండీ ఫిరోజ్

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కును తిరుపాల్ నాయక్‌కు అందజేసినట్లు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ తెలిపారు. మంగళవారం 38వ వార్డులో నివాసం ఉండే తిరుపాల్ నాయక్ కుమారుడు ఈశ్వర్ నాయక్‌కు కొన్ని రోజుల క్రితం ఇంటిపైన ఉండగా 33 కేవీ కరెంట్ వైర్లు షాక్ కొట్టడంతో మిద్దెమీద పడిపోయాడు. వెంటనే చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు పరీచించి కర్నూలుకు తీసుకొని వెళ్ళాలని చెప్పారు. ఈ విషయాన్ని 38వ వార్డు టీడీపీ ఇన్‌చార్జి దేరెడ్డి శివనాగిరెడ్డికి తెలియజేయగా ఆయన స్పందించి టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్‌కు విషయాన్ని తెలియజేయగా కర్నూలు హాస్పిటల్‌కు ఫోన్ చేసి అక్కడ వైద్యం జరిగేటట్లు చేయించి ఈశ్వర్ నాయక్ ప్రాణాలు కాపాడారు. అలాగే వైద్యం కోసం రూ. 1.80 లక్షల విలువ చేసే సీఎం సహాయక నిధి చెక్కును తిరుపాల్ నాయక్‌కు ఫిరోజ్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌కు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్‌కు, 38వ వార్డు ఇన్‌చార్జి దేరెడ్డి శివనాగిరెడ్డిలకు ఈశ్వర్ నాయక్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## తైక్వాండోలో పాల్గొనే విద్యార్థినీకి ఆర్థిక సహాయం



విద్యార్థినిని సన్మానిస్తున్న శమంతకమణి

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ ః** అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఈ నెల 9,10,11 వ తేదీల్లో మూడురోజుల పాటు నిర్వహించిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో టిఎం హరిప్రియ అండర్-59జూనియర్స్ విభాగంలో బంగారు పతకం సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థిని హరిప్రియకు నగురూరు శమంతకమణి నివాసంలోని ఆమె చాంబర్‌లో శాలువా, మొమెంటోతో సన్మానించి ఆర్థిక సహాయం అందచేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ఆత్మరక్షణ క్రీడా అయినటువంటి తైక్వాండోలో రాణించాలని, కర్నూలు జిల్లాకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ నెల 23, 24, 25వ తేదీల్లో ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్‌లో జరిగే జాతీయ స్థాయి తైక్వాండో పోటీలలో మంచి ప్రతిభను కనబరిచాలన్నారు. అనంతరం తైక్వాండో కోచ్ సతీష్ కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు మహేశ్వరి, సాయిబాబాలు పాల్గొన్నారు.

## కౌలు రైతులు కౌలు కార్డు తప్పనిసరిగా పొందాలి

**– వరిలో జింక్ వాడకం వలన అధిక దిగుబడులు**



**మహానంది, మేజర్‌న్యూస్ :** కౌలు రైతులు కౌలు గుర్తింపు కార్డు తప్పనిసరిగా పొందాలని దాని వలన ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బొల్లవరం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులకు సూచనలు, సలహాలు చేశారు. పంట దిగుబడిలో మెలకువలను తెలియజేశారు. కౌలు కార్డుల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వరి సాగు చేసే రైతులు ప్రతి మూడు సీజన్లకు ఒకసారి ఎకరాకు 20 కిలోల జింక్‌ను పంటలో ఖచ్చితంగా వేసుకోవాలని తెలిపారు. జింక్‌ను బాస్వరంను ఎరువులతో కలిపి వాడరాదని తెలిపారు. కాంప్లెక్స్ ఎరువులు వాడరాదని గంధకం కలిగిన కాంప్లెక్స్ ఎరువులు అధికంగా వాడటం వల్ల వేర్లు కుల్లిపోయి మొక్కలు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రతి రైతు భూసార పరీక్షలను చేయించుకోవాలని తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ముందస్తు వరి నాట్లను వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ సిబ్బంది చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మేలైన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి



మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి పవన్ కుమార్

**బండి ఆత్మకూరు రూరల్ ,మేజర్ న్యూస్:** మండలం ఈర్నపాడు కడమలకాలువ గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆధ్వర్యంలో పొలం పిలు స్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండ లంలో 69[illegible] మంది రైతులు అన్నదాత సుఖీభవ పథకాని[illegible] అర్హులు, రైతులు ఈ కేవైసీ కొరకు రైతు సేవ కేంద్రాలకు గ్రామ సచివాలయలకు తిరగవలసిన అవసరం లేదని,ఈ కేవైసీ అప్డేట్ అయిందని ఏవో తెలిపారు. 365 రోజులు భూమిని పంటలతో కప్పి ఉంచడం ద్వారా భూమి యొక్క సేంద్రియ కర్బనం శాతం పెంచుకోవచ్చు, ఒకే పంట బదులు పలు పంటల విధానంతో పంటల వైవిద్య%శీ% ద్వారా వివిధ పోషకాలు అందుబాటులోకి వచ్చి పంట దిగుబడి పెరగడమే కాక చీడపీడలు వల్ల కలిగే నష్టాన్ని నివారించవచ్చు, అవసరం మేరకు మాత్రమే రసాయనిక ఎరువులు పురుగుల మందులు కలుపు మందులు వాడాలి, సాధ్యమైనంత వరకు సేంద్రియ వ్యవసాయము చేపట్టాలని ఏవో తెలిపారు. రైతులు సాగు చేయ పంటలకు సిఫారసు చేయబడిన పంట యాజమాన్య పద్ధతుల అమలులో అంతర పం టలుగా కంది సజ్జాలసంద, సరిహద్దు పంటలుగా జొన్న మొక్కజొన్న, ఎర్ర పంటలుగా బంతి ఆముదం ఆవాలు సాగు చేసి లింగాకర్షణ బుట్టలు పసుపు తెలుపు ,నీలం జిగురు పల్లాలు మరియు వేప కషాయం వంటివి ఉపయోగించి తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొం దాలని రైతులను ఏవో కోరారు. వారితోపాటు గ్రామ సర్పం చ్లు ఎంపీ టీసీలు వ్యవసాయ విస్తరణ సిబ్బంది సా్మ్రాట్ నాగరాజు పలువురు రైతులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
బుధవారం | 18 జూన్ 2025

# ప్రతి బిజెపి కార్యకర్త తమ ఇంటి వద్ద ఒక చెట్టు మొక్కను నాటుకోవాలి



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా సుపరిపాలన దివాస్ భాగంగా తల్లికి వందనం పేరుతో ఒక మొక్క నాటడం జరిగిందని ప్రతి బిజెపి కార్యకర్త తల్లికి వందనం పేరుతోతమతమ ఇంటిదగ్గర ఒక మొక్కను నాటుకోని పర్యావరణాన్ని పెంపొందించాలని ప్రధానమంత్రి సూచించారని మంత్రాలయ నియోజకవర్గం బిజెపి పార్టీ కో..కన్వీనర్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మంగళవారం పెద్ద కడుబూరు మండల పరిదిలోని కల్లుకుంట గ్రామంలో భారతీయ జనాతా పార్టీ కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పలువురిని బిజెపి నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకుభారతీయ జనతాపార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అయన పిలుపునిచ్చారు. మంత్రాల నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని బలపేతం చేసే దిశగా రాష్ట్ర పార్టీ జిల్లా పార్టీ అడుగులు వేస్తుందని కార్యకర్తలకు దిశా నిర్దేశం అయనచేశాడు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి కోకన్వీనర్ చిన్న ఈరన్న మండల అధ్యక్షుడు పురుషోత్తం గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్న నరసప్ప. భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భార్య మద్యంకు డబ్బులు ఇవ్వలేదని వ్యక్తి ఆత్మహత్య

- పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గోనెగండ్లకు చెందిన బాలముని మద్యంకు బానిసయ్యాడు. మద్యం తాగనిదే నిద్ర పట్టదు. ఏపని చేయలేడు. అయితే ఆ కుటుంబం కూలీ పని చేసి జీవనం సాగించేది. భార్య నరసమ్మను భర్త బాలముని మద్యంకు డబ్బులు అడిగాడు. తన దగ్గర లేవని చేప్పడంతో ఆగ్రహంతో పురుగుల మందు తాగు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన గోనెగండ్లలో జరిగింది. సీఐ విజయభాస్కర్ అందించిన సమాచారం



ఆత్మహత్య చేసుకున్న బాలముని

మేరకు గోనెగండ్ల కు చెందిన ఉప్పరి బాలమునికి భార్య నరసమ్మ ఇద్దరు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. వీరు ప్రతి రోజు కూలీ పనులకు వెళ్లి జీవనం సాగించేవారు. అయితే గత కొంత కాలంగా బాలముని (44) మద్యం కు బానిసయ్యాడు. ప్రతి రోజు మద్యం తాగకుండ ఉండలేక పోయేవాడు. మద్యం తాగి ఇంట్లో అందరితో గొడవకు దిగేవాడు. అయితే సోమవారం రాత్రి బాలముని భార్య నరసమ్మ దగ్గరకు వచ్చి మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వాలని అడిగాడు. భార్య నరసమ్మ తన దగ్గర డబ్బులు లేవని చెప్పడంతో భార్య పై కోపగించుకున్నాడు. ఆగ్రహంతో ఊగిపోతు గ్రామ శివార్లలో ఉన్న పంట పొలం దగ్గరకు వెళ్లిపురుగుల మందు తాగాడు. తాగితనఇంటికి వచ్చితన భార్యతో తాను పురుగుల మందు తాగినట్లు తెలిపాడు. దీంతో కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యసేవల కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున బాలముని వ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. భార్య నరసమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని ధర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి కలిసిన వైసిపి నేతలు

**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిను మంగళవారం రాత్రి విజయవాడలో తుగ్గలి మండలం వైఎస్ఆర్సిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి కుమారుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్రగుడి రామచంద్రారెడ్డి, వైసీపీ నాయకులు రాతనమోహన్‌రెడ్డి,తుగ్గలి చంద్రశేఖర్ రెడ్డి, నరేష్ రెడ్డిలు కలిశారు. ఈసందర్భంగా వైయస్‌జగన్మోహన్‌రెడ్డి తమకు అండగా ఉంటానని భరోసాఇచ్చారని తెలిపారు.కూటమి ప్రభుత్వంఅవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, అక్రమ కేసులు తదితర వాటిపై పోరాటాలు చేసేందుకునాయకులు, కార్యకర్తలు, సిద్ధంగా ఉండాలని, అందుకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటానని భరోసా ఇచ్చినట్లు



తెలిపారు. అలాగే తాము కూడా కూటం ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వైయస్ జగన్మోహన్ రెడ్డికి తెలియజేసినట్లు తెలిపారు.

# చిన్నమరివీడు వెల్ఫేర్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలి



**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** విధులకు సక్రమంగా హాజరుకాని వెల్ఫేర్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని చిన్నమరివీడు గ్రామానికి చెందిన లేపాక్షినాయుడు, మురళి, ఉసేన్ డిమాండ్ చేశారు. మంగళవారం చిన్నమరివీడు గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వెల్ఫేర్ అసిస్టెంగా పనిచేస్తున్న అశ్విని విధ లకు సక్రమంగా హాజరుకావడంలేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం రేషన్కార్డుల లో మార్పులు చేర్పులు, కొత్తరేషన్ కార్డు మంజూరు అవకాశాలు కల్పిందన్నారు. గ్రామంలో పనిచేసు న్న వెల్ఫేర్ అసిస్టెంట్ సక్రమంగా విధులకు రాకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. గత రెండు రోజులుగా విధులకు హాజరుకాలేదని దీంతో పనుల నిమిత్తం కార్యాలయం కు వచ్చిన ప్రజలు నిరాశతో వెనుతిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అలాగే డిజిటల్ అసిస్టెంట్ కూడా రాలేదని అధికారులకు తెలిపితే డిజిటల్ అసిస్టెంట్ సెలవు పెట్టారని వెల్ఫేర్ అసిస్టెంట్ సెలవు పెట్టలేదని అధికారులు తెలిపినట్లు వారు తెలిపారు. వీరి అశ్రద్ధ కారణంగా పథకాలను పొందలేక పోతున్నామని ఆరోపించారు. కావున వెల్ఫేర్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ విషయం పై ఎంపీడీవో మణిమంజరిని వివరణ కోరగా రెండు రోజులుగా వెల్ఫేర్ అసిస్టెంట్ విధ లకు రావడంలేదు అందుచేత ఆమె పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు ఎంపీడీవో తెలిపారు. నిరసన కార్యక్రమంలో దేవదాస్, ప్రకాష్ ఆనంద్, వెంకటేష్ సురేష్ మహేష్ పాల్గొన్నారు.

# పీడలపై జాగ్రత్తగా ఉండాలి - వ్యవసాయ అధికారి

**సంజామలమేజర్,న్యూస్ః**

సంజామల మండల పరిధిలోని ముదిగేడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి భూమా జ్యోతి నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ఈకేవైసి చేయించుకోవాలని మరియు కరీఫ్ పంట కాలానికి కావాల్సిన విత్తనాలు మరియు ఎరువులు గురించి రైతులతో చర్చించడం జరిగింది. గ్రామంలో సాగు చేస్తున్న మొక్కజొన్న పైరును పరిశీలించి మొక్కజొన్నను ఆశించు చీడా పీడల గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ఎ.ఈ.ఒలు వెంకటేశ్వర రెడ్డి, శ్రీకాంత్, వి.ఎ.ఎ సురేంద్ర, ఎంపిఒలు పాల్గొనడం జరిగింది.

# అహోబిలంలో యోగాంధ్ర ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డిఓ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం గ్రామంలో మంగళవారం యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లను నంద్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి విశ్వనాథ్ పరిశీలించారు. ఈనెల 18న నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అహోబిలంలో యోగా కార్యక్రమానికి వస్తుండడంతో ఎందుకు సంబంధించిన ఏర్పాట్లను టూరిజం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈకార్యక్రమంలోఆళ్లగడ్డమండలతహశీల్దార్‌జ్యోతిరత్నకుమారి పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆర్డీవో విశ్వనాథ్

# మండల పశు వైద్య అధికారిణిగా నందిని



బాధ్యతలు చేపట్టిన నందిని

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలోని ముత్యాలపాడు గ్రామంలోని పశు వైద్యశాలలో మండల పశువైద్యాధికారిగా డాక్టర్ నందిని మంగళవారం బాధ్యతలు చేపట్టారు గతంలో ఇక్కడ పనిచేస్తున్న సాయిబాబా ఉయ్యాలవాడ మండలం అల్లూరు పశు వైద్యశాలకు బదిలీపై వెళ్లారు. చిత్తూరు జిల్లా నుండి డిప్యూటేషన్ పై ఉయ్యాలవాడ మండలం అల్లూరులో పనిచేస్తున్న నందిని సాధారణ బదిలీల్లో భాగంగా ముత్యాలపాడు పశు వైద్య శాలకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడి రైతులకు అందుబాటులో ఉండి పశు వైద్య సేవలు అందజేస్తామని ఆమె తెలిపారు.

# వెన్నుపోటు పొడవడం టీడీపీకి అలువాటే

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** ప్రజలకు నమ్మకున్న నాయకులకు వెన్నుపోటు పొడవడం చంద్రబాబునాయుడికి ఆ పార్టీనాయకులకే చెల్లుతుందని మాజీ ఎంపీపీ వైసీపీ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, తాలుకా బీసీ సెల్ అధ్యక్షుడు మురళినాయుడు, ఇమ్రాన్ నవాజ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో వెన్నుపోటు పేరుతో ప్రభుత్వ వైఫల్యాలను పెర్కొంటు వైసీపీ ప్రచురించిన పుస్తకం ను వారు విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మట్లాడుతూ ఏడాది కాలంలో కూటమీ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని హత్యలు అత్యాచారాలు, అరాచకాలు ఏడాది కాలంలో పెరిగి పోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ వైస్చర్మన్ మన్సూర్, దొరబాబు, ఉల్పాల రంగన్ననాయుడు. చికెన్రాజా, మాబువలి, నద్దిముల్లా, కమల్బాషా, ఉస్మాన్, మునెప్ప పాల్గొన్నారు.



వెన్నుపోటు పుస్తకం ను అవిష్కరిస్తున్న వైసీపీ నాయకులు

# ఉపాధ్యాయులకు ఘన సన్మానం



సన్మాన కార్యక్రమం నిర్వహించిన ప్రిన్సిపాల్ వంశీ మోహన్

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో ఉపాధ్యాయులకు ఘన సన్మానం లభించింది. ఉపాధ్యాయుల సాధారణ బదిలో భాగంగా మండలంలోని ఏపి మోడల్ స్కూల్ లో విధులు నిర్వహింస్తున్న ఐదు మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళున్న లెక్కల మాస్టర్ బి. బాలాజీ, కెమిస్ట్రీ టీచర్ శ్రావణి,హిందీ టీచర్ వీర భద్రమ్మ,ఇంగ్లీష్ టీచర్ శారద,తెలుగు టీచర్ రవిలకు ఈసందర్భంగా మంగళవారం ప్రిన్సిపాల్ వంశీ మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బదిలీ పై వెళ్తున్న వీరి స్థానంలో ఆరు మంది ఉపాధ్యాయులు నేడు జాయిన్ కానునరాని ప్రిన్సిపాల్ వంశీ మోహన్ తెలిపారు.

# బనగానపల్లెలో పాలిసెట్ కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్ః** బనగానపల్లెలోని వాసవీ పాలిటెక్నిక్ కళాశాలలో పాలిసెట్ కౌన్సిలింగ్ సెంటర్‌ను ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ రమణా రెడ్డి తెలిపారు. ఈ నెల 21వ తేదీ నుండి కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం కానుందని ఈ అవకాశాన్ని స్థానిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కౌన్సిలింగ్ సెంటర్ రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి చొరవతో సాధ్యమైందన్నారు. విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని మంత్రి బి.సి చేసిన ప్రయత్నాన్ని కళాశాల యాజమాన్యం అభినందించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బోధనా మరియు బోధనేతర సిబ్బంది మంత్రి బి.సికి హృదయపూర్వక కృతజ్ఞతలను తెలియజేశారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పత్తికొండ, మేజర్ న్యూస్:**

మలేరియా, డెంగ్యూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల ప్రవర్తన ఉండాలని డాక్టర్లు కల్పన, ఆదినాగేష్, మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ కల్పన ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌నందు మలేరియా నివారణ మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జూన్ మాసమంతా మలేరియా నివారణ మహోత్సవాలు జరుగుతాయన్నారు. ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హారిక, డాక్టర్ వెంకటేశ్వర్లు, ఆరోగ్యకార్యకర్త రమేష్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## పొలిటికల్ పార్టీలతో ఆర్డీవో సమావేశం



సమావేశమైన ఆర్డిఓ విశ్వనాథ్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ మండల రెవెన్యూ కార్యాలయాన్ని మంగళవారం నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోనిపొలిటికల్ పార్టీ ప్రతినిధులతో ఆర్డీవో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో విశ్వనాథ్ మాట్లాడుతూ రాజకీయపార్టీలు తప్పులు లేని ఓటర్ల జాబితా తయారీలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతం నుండి వలస వెళ్లిన వారి ఓట్లను బదిలీ చేయడంతో పాటు, మరణించిన వారి ఓట్లను ఓటర్ జాబితా నుండి తొలగించాలని కోరారు. 18 సంవత్సరం నిండిన కొత్త ఓటర్లను నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, టీడీపీ వైసీపీ, పార్టీల నేతలు పాల్గొన్నారు.

## జాలవాడీలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని జాలవాడీ గ్రామంలోని స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న అన్ని తరగతుల విద్యార్థులకు కలిసి మంగళవారం పాఠశాలకు చెందిన విద్యకమిటీ చైర్మన్. గ్రామ టిడిపి నాయకులు ముక్కన్న. కంభగిరి కురవ శ్రీని వాసులు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నేరుగా విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్త కాలు. నోట్ పుస్తకాలు కూడా ఇవ్వడం జరిగిందని. అంతేకాకుండా విద్యార్థులు తల్లిదండ్రులు కూడా పిల్లల ను సక్రమంగా బడికి పంపించాలను అలాగే రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విద్యాభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు వెచ్చిం చాడని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విక్టోరియా,పార్వతమ్మ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగా దినోత్సవంను విజయవంతం చేయండి

**మండల నోడల్ అధికారి జివి. రమణారెడ్డి**



నోడల్ అధికారి ప్రత్యేక సమావేశం నిర్వహించిన దృశ్యం

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.మండలంలో మంగళవారం ఎంపీడీఓ కార్యాలయం నందు మండల అధికారులతో మండల నోడల్ అధికారి జివి.రమణ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 21న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలనీ సూచించారు. అదేవిదంగా ప్రభుత్వ సర్వేలను త్వరగతిన పూర్తి చేయాలనీ సూచించారు. ఈకార్యక్రమంలోమండల నోడల్అధికారి జివి.రమణరెడ్డి,ఎంపీడీఓ రాణెమ్మ, ఏఎస్ఓ. శ్రీనివాసులు, ఆయా గ్రామసచివాలయ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాల అడ్మిషన్లకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు



క్యాన్వాసింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె పట్టణంలోని డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనట్లు తెలియజేస్తూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న డబుల్ మేజర్ డిగ్రీ కోర్సులపై సమాచారం కోసం కళాశాలలో హెల్ప్ డెస్క్ను ఏర్పాటు చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. లలిత, ఇంటర్మీయడిట్ ఉత్తీర్ణలైన విద్యార్థులు తగిన ధృవపత్రాలతో కళాశాలలో చేరవచ్చని తెలిపారు. కళాశాల హెల్ప్డెస్క్ ఉమామహేశ్వర రెడ్డి 9885520281, శ్రీమతి వరలక్ష్మి 917706423, ఉమా శంకర్8465067583, రూపేశ్వరుడు 9642770981 నెంబర్లను సంప్రదించవచ్చని వారు తెలిపారు.

## కూటమిలో ఏడాదంతా మోసాలు, ఆరాచకాలే – ఎంపిపి

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో ఏడాదిపాలన అంతా మోసాలు, ఆరాచకాలేనని ఎంపిపి నారాయణదాసు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే శ్రీదేవమ్మ స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వెన్నుపోటు రాజకీయంపై పుస్తకావిష్కరణ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ, సూపర్సిక్స్ పథకాలు అమలు చేస్తామని, ఇంతవరకు ఏం చేసింది లేదన్నారు. తల్లికి వందనంలో భారీగా కోతలు విధించారన్నారు. జగన్ అంటే నమ్మకం – చంద్రబాబు అంటే మోసమంటూ ఏద్దేవా చేశారు. చంద్రబాబు ఆరాచకాలు, మోసాలను పుస్తకంలో వివరించారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చకపోతే చంద్రబాబు నాయుడుకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని వారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చేంతవరకు వైఎస్సార్సిపి పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ నాయకులు శ్రీరంగడు, టిఎండి హుసేన్, సర్పంచ్ రెహమాన్, సర్పంచ్ తిప్పయ్య, పెద్దహుల్తి నాగరాజు, జూటూరు జయచంద్రరెడ్డి, భాస్కర్ నాయక్, గుండు మహ్మద్ చందోలి రవిరెడ్డి, కృష్ణారెడ్డి, పందికోన రవి కుమార్, పులికొండ నరసింహులు, వార్డు మెంబర్ మోహన్, గణపతి, ఆంజనేయ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామంటే నమ్మి మోసపోవద్దు.. డిఎస్పి రామాంజనేయక్



గ్రామ సభలో మాట్లాడుతున్న డిఎస్పి రామాంజనేయ

**పాములపాడు,మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన పోలీస్ కానిస్టేబుల్ డీఎస్సీ పోటీ పరీక్షలకు సంబంధించి ఉద్యోగాలు ఇప్పిస్తామని ఎవరైనా చెబితే నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని ఆత్మకూరు డిఎస్పి రామాంజనేయ అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని లింగాల గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కచ్చితంగా ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఆన్లైన్ గేమ్స్ , ఆన్లైన్ లోన్స్ , యాప్స్, ఓటిపి, ఆన్లైన్ ట్రాన్సాక్షన్స్ లకు సంబంధించి ఎవరైనా ఉద్యోగం ఇస్తామని చెబితే నమ్మవద్దని వివరించారు. మహిళలపై జరిగే నేరాలు బాల్య వివాహాలు, గురించి తెలిపారు ఇటీవల కాలంలో సెల్ఫోన్ వినియోగం ఎక్కువైందని తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి, ఎస్సై సురేష్ బాబు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

వెన్నుపోటు పుస్తకాల పోస్టర్ విడుదల చేసిన వైసీపీ నాయకులు



**తుగ్గలి,మేజర్న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రినారాచంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను గాలికొదిలేసారని, ప్రజలకు వెన్నుపోటు పొడిచారని వైసిపి నాయకులు జిట్టానగేష్యాదవ్, ఆర్ హనుమంతు, అట్లా గోపాల్రెడ్డి, జడ్పిటిసి పులికొండ నాయక్, మాజీ ఎంపీపీ ఎర్ర నాగప్ప అన్నారు. మంగళవారము మండల కేంద్రమైన తుగ్గలిలో వెన్నుపోటు పుస్తకాల పోస్టర్లను వారు విడుదల చేశారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్ర మంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో ఇచ్చిన వాటన్నిటిని ఇవ్వకుండా ప్రజలను, ఉద్యోగస్తులను, యువతి యువకులనునిరుద్యోగస్తులను పూర్తిగావెన్నుపోటు పొడిచారన్నారు. మేనిఫెస్టోలో పెట్టిన వాటిని ఇవ్వకు ండా కొన్ని మాత్రమే ఇచ్చి అన్ని చేసినట్లు ముఖ్యమంత్రి చెపుతు న్నారన్నారు. ఇంతవరకు రైతులకు అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచితబస్సు, నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి అటువంటి ఏవి చేయకుండా సూపర్ సిక్స్ ఇచ్చామని దానిపై ఎవ్వరు మాట్లాడిన నాలుక మందం అవుతుందని అనడం సరికా దన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మేనిఫెస్టోలు ఇచ్చిన వాటిని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుధాకర్రెడ్డి, గుంత రఘు, రాంపురం గంగాధర్, గోవిందరాజులు,రాము నాయక్,ఈశ్వర్ రెడ్డి, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

## జూలై 5న జరగబోయే మెగా లోక్ అదాలత్ను విజయవంతం చేయండి



న్యాయవాదులతో సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** జూలై 5న జరగబోయే మెగా లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్ శైలజ అన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని కోర్ట్ ఆవరణంలో మంగళవారం బార్ అసోసియేషన్ న్యాయవాదులతోఆమెసమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ న్యాయవాదులందరూ కక్షిదారులకు అవగాహన కల్పించి జాతీయ లోక్అదాలతో సద్వినియోగం చేసుకునేలా చేయాలన్నారు. ఏదేని పెండింగ్లో ఉన్న సివిల్ తగాదాల విషయంలో కక్షిదారుల కు మధ్యవర్తిత్వం ద్వారా గాని ఇరు పార్టీల నిర్ణయం ప్రకారం గాని రాజీకావచ్చు అన్నారు. లోక్ అదాలత్ ద్వారా అప్పీలు లేని తీర్పు పొందవచ్చు అన్నారు. జూనియర్ సివిల్ జడ్జి భాస్కర్ మాట్లాడుతూ న్యాయవాదులు కక్షిదారులకు కేసుల విషయంలో అవగాహన కల్పించాలన్నారు.ముందస్తు బెంచుల ద్వారా కూడా మధ్యవర్తిత్వం జరిపి కేసులను పరిష్కరించే దిశగా న్యాయ వాదులు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు శివరామిరెడ్డి, ఏజిపి గుర్రెడ్డి, ఏపీపీ శివప్రసాదరావు, సుబ్బయ్య, సీనియర్ న్యాయవా దులు సూర్యనారాయణ రెడ్డి, నీలకంతేశ్వరం,సుబ్బరామిరెడ్డి, రమణయ్య, తిరుపాల్రె డ్డి, సోమశేఖర్ రెడ్డి, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# కలెక్టర్ అయినా మాతృమూర్తే..

(మొదటి పేజి తరువాయి)



తరగతి గదిలో ఉపాధ్యాయురాలిగా మారిన కలెక్టర్ గణియా రాజకుమారి

చూసిన ఘటన నంద్యాల జిల్లా పాణ్యం మండల పరిధిలోని సుగాలిమెట్ట ఏపీ మోడల్ స్కూల్లో కనిపించింది. నంద్యాల జిల్లా కలెక్టర్ గణియా రాజకుమారి పరిపాలనలో భాగంగా మంగళవారం సుగాలిమెట్ట ఏపీ మోడల్ స్కూల్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలలో అందిస్తున్న విద్యా అభ్యాసంపై విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలోని సౌకర్యాలను అడిగి తెలుసుకుంటూ ఇబ్బందులను గురించి ఆరాతీశారు. ప్రధానంగా త్రాగునీటి వసతితో పాటు పాఠశాలకు అప్రోచ్ రోడ్డు సమస్యను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల సంఖ్యతో పాటు హాజరు శాతాన్ని పరిశీలించారు. ప్రయోగశాలలో అన్ని వసతుల వివరాలపై ఆరా తీశారు. పాఠశాల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అనంతరం పదవ తరగతి గదిని పరిశీలించారు. అక్కడ ఉపాధ్యాయురాలిగా మారి ఇంగ్లీష్ క్లాసను తీసుకున్నారు. పాఠ్యాంశాలపై ఎలా ఆలోచించాలి, భవిష్యత్తులో పోటీ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి, తదితర అంశాలను విద్యార్థులకు ఉద్భోదించారు. అనంతరం మధ్యాహ్న భోజన సమయానికి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులకు గోరుముద్దలు తినిపించారు. వంటశాలతో పాటు స్టోర్ రూమ్లో నిల్వ ఉన్న సరుకులను పరిశీలించి వాటి నాణ్యతను తనిఖీ చేశారు. ప్రభుత్వం అందించే మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహారాన్ని అందించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మోడల్ స్కూల్లో సమస్యలను, ఇబ్బందులను తన దృష్టికి తీసుకొని వస్తే చర్యలు తీసుకుంటామని ప్రిన్సిపల్ను, ఎంఈవోను ఆదేశించారు. కలెక్టర్గా ఎంతో బిజీగా ఉండే గణియా రాజకుమారి మోడల్ పాఠశాల ఆకస్మిక తనిఖీలో తనలోని మాతృత్వాన్ని ప్రదర్శిస్తూనే ఉపాధ్యాయురాలిగా మారి కలెక్టర్గా తన విధి నిర్వహణను నిర్వహించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమైంది.



మధ్యాహ్న భోజనం చేస్తున్న కలెక్టర్ గణియా రాజకుమారి

సూర్య
www.suryaa.com






యోగా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, కలెక్టర్, ఎంపి, ప్రజా ప్రతినిధులు




యోగా విన్యాసాలు చేస్తున్న చిన్నారులు

# విద్యతో పాటు యోగాను అభ్యసించండి

■ 5వేల మందితో సామూహిక యోగాసనాలు ■ వారసత్వ సంపద యోగా ■ రాష్ట్ర భారీ పరిశ్రమల మంత్రి టిజి భరత్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** మన దేశ వారసత్వ సంపద యోగాను విద్యతో పాటు అభ్యసించాలని రాష్ట్ర పరిశ్రమల మంత్రి టి.జి.భరత్ సూచించారు. మంగళవారం స్థానిక అవుట్‌డోర్ స్టేడియంలో మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు, ఎన్సీసీ విద్యార్థులు, మహిళలు, అధికారుల భాగస్వామ్యంతో 5వేల మంది థీమాటిక్ యోగా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి భరత్ యోగా అనంతరం మాట్లాడుతూ జూన్ 21వ తేదీన ప్రపంచ యోగా దినోత్సవంలో భాగంగా పెద్ద ఎత్తున యోగా కార్యక్రమాలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఇందుకోసం ఇప్పటి వరకు 11 లక్షల మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, ఇందులో కర్నూలు జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిందని చెప్పారు. ఐదు వేల సంవత్సరాల క్రితం నుండి యోగా మనకు వారసత్వంగా అందుతోందని, యోగాభ్యాసంతో శారీరక, మానసిక ఆరోగ్యం వస్తుందని మంత్రి చెప్పారు. విశాఖలో 5లక్షల మందితో యోగా కార్యక్ర మాన్ని నిర్వహించబోతున్నారని, ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరవుతున్నారని, ఇది గిన్నిస్ బుక్‌లోకి స్థానం సంపాదించేలా ఉంటుందని ఆయన చెప్పారు. కర్నూలు అవుట్ డోర్ స్టేడియం అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి చెప్పారు. వాకింగ్ ట్రాక్‌తో పాటు ఇతర మౌళిక సదుపాయలు కల్పిస్తామని ఆయన తెలిపారు. కర్నూలు ఎంపి బస్తిపాటు నాగరాజు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాలు విజయవంతమయ్యాయని చెప్పారు. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చన్న ఆశయంతో జూన్ 21న వతేదీ యోగాడేను పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషా, మునిసిపల్ కమిషనర్ రవీంద్రబాబు, ఆర్డీఓ సంపీద్‌కుమార్, సెట్కూర్ సిఇఓ డాక్టర్ వేణుగోపాల్, జిల్లా పరిషత్ సిఈఓ నారసరరెడ్డి, ఎన్‌సిసి కల్నల్ ప్రసాద్, డిఎస్‌డిఓ భూపతిరావు, ఆయుష్ డాక్టర్ ప్రసాద్, మునిస్వామి, నివేదిత, లలనప్రియ, రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాశ్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిన్నారులు నిర్వహించిన అడ్వాన్స్డ్ రిథమిక్ యోగా విన్యాసాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.




యోగా చేస్తున్న మంత్రి టీజీ భరత్

# మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దండి

- ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించండి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్ది వారి ఆర్థిక స్వాలంభనకు తోడ్పాటు అందించాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి మెప్మా పిడి, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అలాగే ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగ మించాలని మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మెప్మా ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక లక్ష్యం 221 యూనిట్లను నెలకొల్పేందుకు మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. నంద్యాల మున్సిపాలిటీలో 111, ఆళ్లగడ్డలో 24, ఆత్మకూరు 19, బేతంచెర్లలో 17, డోన్‌లో 26, నందికొట్కూరులో 24 యూనిట్లను స్థాపించి మహిళల జీవనోపాధి, ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. అలాగే ఓఎస్‌జిసి స్వయం సహాయక సంఘాల మహిళలు విక్రయించే ఉత్పత్తులను పెద్ద ఎత్తున ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్యాంకర్లు రుణాలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

# తల్లికి గౌరవం ఇవ్వని వ్యక్తి జగన్..గిత్త

- రాష్ట్రంలో 67 లక్షల మందికి లబ్ధి
- 2014 నుంచి 19 వరకు అరాచక పాలన
- ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సీఎం



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** తల్లికి గౌరవం ఇవ్వని వ్యక్తి, ఇవాళ తల్లుల అకౌంట్ లో నగదు జమ అవుతుంటే కడుపులో ఆక్రోశం తట్టుకోలేక విష ప్రచారాలకు తెర తీస్తున్నారు అంటూ నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య వైయస్ జగన్ పై మండిపడ్డారు. మంగళవారం స్థానిక మార్కెట్ యార్డ్ కమిటీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో దాదాపు 42 లక్షల మంది విద్యార్థులకు మాత్రమే వేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత 67 లక్షల మంది లబ్ధిదారుల కుటుంబాలకు తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి అకౌంట్లో నగదు జమ చేసి సూపర్ సిక్స్ పథకాలలో మరో హామీ నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నా రు. ఇచ్చినమాట నిలబెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 2014 నుంచి 19 వరకు రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిం దని, చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీని నిలబెట్టుకు న్నందున జగన్ మోహన్ రెడ్డి అక్కసు వెళ్లగక్కుతూ లేనిపోని ఆరోపణలు చేయడం సమంజసం కాద న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటే శ్వర్లు యాదవ్, పగిడ్యాల టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు గుంజుపల్లె భాస్కర్ రెడ్డి , కౌన్సిలర్ మొల్ల జాకీర్ హుస్సేన్, టిడిపి నాయకులు లాయర్ జాకీర్, టిడిపి సీనియర్ నాయకులు వంగాల శివరామిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అబ్దుల్లా రమేష్ పాల్గొన్నారు.

# ఆక్రమణలపై ఉపేక్షించొద్దు ..

- ట్రాఫిక్ నియంత్రణ పై దృష్టి సారించండి
- 5 శాతం లెస్ కంటే ఎక్కువ లెస్‌కు టెండర్ వేయొద్దు
- నగరం రూపు మారాలి
- నగరపాలక అధికారులతో మంత్రి టీజీ భరత్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి టీజీ. భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** కర్నూలు నగరంలో ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రోడ్ల ఆక్రమణలను ఉపేక్షించవద్దని, ఎప్పటికప్పుడు వాటిని తొలగించాలని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ మునిసిపల్ అధికారులను ఆదేశించారు. నగర రూపురేఖలు మార్చేందుకు అవసరమైన మార్పులు చేపట్టి, కర్నూలును రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన నగరపాలక అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులు, ప్లానింగ్ సెక్రటరీలతో సమీక్ష నిర్వహించారు. ముందుగా గుత్తేదారులతో మాట్లాడారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, లెస్‌లకు 5% కంటే ఎక్కువ పోవద్దని సూచించారు. 5% కంటే ఎక్కువ లెస్‌లకు టెండర్ వేసిన పనులపై, క్వాలిటీ కంట్రోల్ బోర్డు ద్వారా నాణ్యత ప్రమాణాలు తనిఖీలు చేశాకే బిల్లులు మంజూరు చేస్తామని, నాణ్యతలో రాజీ పడేది లేదని హెచ్చరించారు. అదే విధంగా పనులు దక్కించుకుని ప్రారంభించకుండా జాప్యం చేస్తే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని మంత్రి హెచ్చరించారు. అనంతరం పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో, ప్లానింగ్ కార్యదర్శులతో మాట్లాడారు. నగరం సుందరంగా, అందంగా ఉండాలంటే పట్టణ ప్రణాళిక సిబ్బంది పర్యవేక్షణ చాలా కీలకమైనదన్నారు. ఆక్రమణలు ఉపేక్షించొద్దని, దీనిపై పైస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వెండర్స్ జోన్లను త్వరితగతిన ఏర్పాటు చేయాలని, బహిరంగ ప్రదేశాల రహదారులపై తోపుడు బండ్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో వీధి వ్యాపారులు ఎంతమంది ఉన్నారో, అనుమతులు ఎంత మంది తీసుకున్నారో వంటి వివరాలను వారంలోగా తనకు అందజేయాలని ఆదేశించారు.

ట్రాఫిక్ ఇబ్బందులు ఎక్కువ ఉన్న ప్రదేశాల్లో రహదారుల ఆక్రమణలపై చర్యలు తీసుకునేందుకు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆలస్యం చేయొద్దని స్పష్టం చేశారు. రహదారులపై, కూడళ్లపై బ్యానర్లు, పోస్టర్లు అతికించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత వ్యక్తులు జరిమానాతో వినకపోతే, కేసులు నమోదు చేసేందుకు వెనకాడొద్దని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించే ఆక్రమణలు తక్షణమే తొలగించాలని, ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు అన్వేషించి వెండర్ జోన్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాంతాలు సుందరంగా తీర్చిదిద్దేందుకు, క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది ప్రణాళిక రూపొందించాలని, అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటా మని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జీ ఎస్‌ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, కార్పొరేటర్ పరమేష్, డిఈఈలు, తదితరులు పాల్గొన్నారు.